"కార్లు లేకపోతే మాకేమీ నష్టం లేదు. టెలిఫోన్ లేకపోతే సామాన్యులకేమీ నష్టం లేదు. అయితే, ఈ ని. హా. దే. శ. లేకపోతే....?

ఊరంతా అట్టుడికిపోతూంది. సమ్మెలు, లాకౌట్లు బంద్‌లూను. ఎక్కడ చూసినా జన సందోహం రద్దీ, ట్రాఫిక్ జామ్‌లూను. శాంతియుతంగా ఏ పని చేద్దామన్నా అవడంలేదు.

నిరాహార దీక్షంత శాంతియుత కార్యక్రమం యింకేదైనా వుందా? అదికూడా చెయ్యడానికి వీలులేకపోతూందంటే యిహ నేమిటి చెప్పడం?




ఎక్కడ షామియానాలు ఎత్తినా, ఎక్కడ తడకల షెడ్డు కట్టినా వెంటనే మునిసిపల్టీ వాళ్ళో రివింజీ డిపార్టుమెంటువాళ్ళో ఆఘాయి మేఘాలమీదవచ్చి వాటిని వూడ పీకేస్తున్నారు. ఎందుకు? సదరు షెడ్డు వేసినజాగా మునిసిపల్టీ వారిదో, రివింజీవారిదోనట. టెంపరరీగానైనా షెడ్డు హక్కు రాజ్యాంగంలో దఖలు పడి లేదుట

వ్హేర్ దేరీస్ ఎ విల్ దేరీస్ ఎ వే అని ఆంగ్లేయులు తన వద్దనే నేర్చుకున్నారంటాడు ఊహలరావు.

ఊహలరావు వ్యూహాలరావు కూడా. మంచి మంచి ప్లాన్లు వేస్తూ వుంటాడు. ఏదో "దొంగ" సర్టిఫికేటు సమర్పించేదని వున్న గుమస్తా ఉద్యోగం కాస్తా ఊడపీకేశారు. మంచి సర్టిఫికేటు ఇచ్చిన

# ఫీస్ట్ అన్ను లైఫ్

## నిష్ఠల వెంకటరావు

వాడికి మహా ఉద్యోగం ఇచ్చేసినట్లు? ఆర్డీ ఇచ్చిన జీతాలుమాత్రం తిరిగి కక్కమనలేదుట. లార్డ్ క్రిష్టాన్ బర్త్ ప్లేస్‌కి పంపలేదుటకూడా. విజయనగరం—వైజాగ్ డైరక్టు బస్‌లాగ తిన్నగా ఇంటికి తోమ్మన్నారట....

అదేనండి అతని కెరీర్‌లో టర్నింగ్ పాయింటు జీవితంలో కొత్త మలుపు! రెండు రెళ్ళు ఏడు. ఏడురెళ్ళు డెబ్బై. దేర్ యువార్. వచ్చింది ఊహ, తట్టింది ఆలోచన, పన్నెడు వ్యూహం.

మా రాజుగారి కాళ్ళు పట్టుకుని బంకుల దిబ్బ మీద పన్నెండు అడుగుల జాగా సంపాదించేడు. పిమ్మట పునాదులు తీసి దాని మీద ఒక కట్టడం కట్టించేడు. ఆ కట్టించిన బిల్డింగ్ ఇహ అద్దెకి ఇవ్వాలి. అక్కడే వుంది లిటిగేషనంతా పెర్మెనెంటుగా అద్దెకిస్తే అద్దెవారు పీట వేసుకుని కూర్చుంటారు. ఎన్ని ఎవిక్షన్ నోటీసులు ఇచ్చినా ఎందరు బేటా అమీన్లు వచ్చినా లాభం లేదు పోనీ లాడ్జింగ్ హౌస్‌లాగా అద్దెకిద్దామా అంటే ఉన్నదల్లా బ్రహ్మచారిలాగ ఒక్కగది. సతి వసతి సౌకర్యాలు ఎరిగినవారు, మరిగినవారు ఆ పక్క చూడమన్నా చూడరు....

పోనీ తనే మదుపుపెట్టి ఓ కిల్లీ కొట్టో, కిరాణా కొట్టో పెడదామంటే వ్యాపార జగత్తు మహిమలు తెలియని తనకి నష్టం రావచ్చు. సో, మెదడు చించి కళ్ళతో లోచించి, బుర్రతో ఆలోచించి ఓ నిశ్చయాని

కొచ్చేడు. అదేకరపత్రత విశ్వయం వట వత్రత శాయికి ఓ మొక్క మొక్కి వెంటనే ఓ కర పత్రం పెళ్ళి శుభలేఖతో శ్రీమతి ఎండ్ శ్రీ లాగ— అచ్చు వేయించేడు. వేయించి వేడివకోడీల్లా పంచుతున్నాడు కరపత్రం ఏమిటే. చిన్న ఎక్కాలబుక్కు లాగ ఆపపేజీలు వుంది. మీదని టైటిలు కిందని మేటరు ఇలా వుంది:—

శ్రీ వి. రావు శ్రీమతిపద్మ సమర్పించు

## నిరాహారదీక్షా శిబిరం

ఈ వూరిలో కొరతలు చాలా వున్నాయి అన్నిటిలో అది పెద్ద కొరత- వూరికి నాదీ అంటూ ఒక నిరాహారదీక్ష శిబిరం లేకపోవడం! కార్లు లేకపోతే మీకేమీ నష్టంలేదు. టెలిఫోన్లు లేకపోతే సామాన్యులకేమీ నష్టం లేదు అయితే ఈ శిబిరం లేకపోతే ఎవరికి నష్టం? వారే వీరు—

ఎన్జీవోలు
ఎల్జీ సీవాళ్ళు
బ్యాంకోద్యోగులు.
ఉపాధ్యాయులు.
అపొజిషను వాళ్ళు.

పై ఐదు తరగతుల వారిని ప్రధానంగా దృష్టిలో వుంచుకొని ఈ నగరంలో ప్రప్రథమంగా ఈ నిహాదీ శిబిరం నిర్మించేము. బిల్డింగ్ పెర్మనెంటుది అయినా టెక్నికల్‌గా 'శిబిరం' అంటున్నాం.

ఇదిఅధునాతనపద్ధతులలోకట్టించితిమి. తాజమహల్‌కట్టిన షాజహాను, సముద్రాన్ని తవ్వించిన సముద్రగుప్తుడులాటి దివాలా కొట్టిన నవాబులు ఈ శిబిర నిర్మాణంలో రోజు కూలీలుగా రాళ్ళుమోసేరు. కెన్ యు గెట్ ఎ మోర్ ప్రిస్టైజియస్ బిల్డింగ్?

మీరు నో అంటారని మాకు తెలుసు.

దీని పునాది భూమి సెంటరుదాకా వేసేము. కమక గ్రైఫాక్స్ పునర్నిర్మించి వచ్చిన గుండుతోగాని. మందుగుండుతో గాని ఈ భవనాన్ని బ్లాస్ట్ చెయ్యలేదు వ్యాస నారాయణ మెట్ట నల్లరాతిపిక్క. ఇంపోర్టెడ్ ఫారిన్ సిమెంటు. క్రాసరిబ్డ్ స్టీల్ రాడ్స్‌తో రీయిన్‌ఫోర్సు చేయబడ్డ సిమెంటు కాంక్రీటు మిక్స్ వాడితిమి. ఏ వెరీ పక్కా 'ఎ' క్లాసు బిల్డింగ్ రెస్ట్ ఎస్యూర్డ్.

గోడలకు మిలమిల మెరిసే సింథెటిక్ ఎనామిల్ పెయింటు. సీలింగుకి డిస్టెంపరు వేయించితిమి. వంటికి వెచ్చని కంటికి చల్లని ఆహ్లాదకర రంగులు ప్రహ్లాద్ ది ఫేమస్ వాల్ పెయింటర్‌గారిచే వేయించితిమి.



కలకలలాడు పూలజడకై జగమెంత తపస్సొనర్చెనో....

ఫొటో : బి. వి. సుబ్బారావు

సదరు శిబిర సింహద్వారం రోడ్డు వొడ్డున తెరచి ముచ్చటగా వుండి మిమ్మల్నే రమ్మంటూన్నట్టు వుంటుంది. వలచివచ్చిన శిబిరాన్ని కాదనరు! చిరు సరి- గమనిక. రోడ్డుకి, శిబిరానికి మధ్యగా మునిసిపిల్లివారి సైడు కాలువ వుంది. మీరు గాభరాగా వచ్చేటప్పుడు కాలు జారి కాలువలో పడవచ్చును! కాని పడరు. ఎందుకంటే అట్టి అవాంతరములు జరగకుండా మా రిసెర్చి ఎండ్ ఎనాలిసిస్ వింగ్ చీఫ్ అయిన చిత్తరంజన్ సింగ్ పర్యవేక్షణలో మొబైల్ కర్ర మెట్లు వేయించితిమి. మొబైల్ కర్ర మెట్లు



శ్రీ కనకదుర్గ నృత్యమందిరం ప్రారంభోత్సవ సంవత్సరంగా విజయవాడ హనుమంతరాయ గ్రంథాలయంలో శ్రీ [illegible]ల్యల రామకృష్ణ ప్రదర్శించిన "[illegible] కలాపం"

ఎందుకు? పెర్మనెంటు మెట్లు ఏల కట్టించలేదు? ఔను- అలా మీరు అడుగుతారని మాకు తెలుసు. ఇదీ కారణం

కొంపతీసి శాంతియుత నిరాహారదీక్షను కూడా "అఫెన్స్"గా డిక్లేర్ చేసి ఏ పోలీసు సోదరులైనా మిమ్మల్ని రిమాండ్ లోకి తీసుకోవచ్చును అట్టి తరి మీరు మాకు ముందుగా హెచ్చరిక చేసినచో నకాలంలో కర్రమెట్లు తక్షణం తొలగించెదం అప్పుడు అగాధము దాటి పోలీసు వారు మీ చెంతకు రాలేరు. కొత్తగా వుద్యోగంవచ్చిన ఏ పోలీసు భాయి ఐనా డ్యూటీ ఈజ్ డ్యూటీ అనే అజ్ఞానంలో మీ దరికి రాబోతే దభాలున మునిసిపల్లి కాలువలో పడిపోతాడు. "వాట్ ఎ ఫాల్ వజ్ దేర్" అని మీరూ మేమూ సింపతీ వ్యక్తపరచినా, శిబిరంవద్ద గుమిగూడిన జనంమాత్రం ఫక్కుమని నవ్వుతారు. అట్టి నవ్వు మీవంటి దీక్ష బూనినవారికి యమా ఎంకరేజింగ్‌గా వుంటుంది. అవునా?

సింహద్వారం కాక శిబిరానికి ఏర్పాటు చేసిన అదనపు ఓపెనింగులు:- కొత్త చిన్న సైజులో వెనుకద్వారము (ఫర్ బేక్ డోర్ ఎగ్జిట్). తూర్పు పడమర గోడల మధ్యలో గవాక్షములు. వున్నవి. వెంటిలేటర్ల సంగతి వేరే చెప్పాలా!

ఓంప్రథమం అంటూ గదిలో కూజాతో చల్లని సలిలపానీయము సతతము సిద్ధముగా యుండును - పాసిక్ గ్లాస్ పక్కనే వుండును. మీ నీరు మీరే తెచ్చుకున్నచో మాకు అభ్యంతరం లేదు. నీరు తాగి పేద దేరి కూర్చునుటకు అనువుగా తాటి

చాపలు రెండు, ఈత చాపలు ఆరు పరచి రెండు పుంజీల చాపలు చక్కగా పరచితిమి. కాశ్మీరు తివాసీగాని, వినోలియా కాని కావలసినవారికి ఛార్జీ అదనం.

సీలింగు సెంటరులో ఒక పదిహేను వాట్ల విద్యుద్దీపాన్ని అమర్చితిమి. అది చాలదు. లేక ట్యూబులైటు మెర్క్యురీ వేపరు కావలసినవారు ముందుగా తెలియచేసినచో అవి అదనపు ఛార్జీకి అమర్చగలం.

ఇంతేనా శిబిరంలో అమరికాలు అని తొందరపడి 'ప్చ్' అనకండి. ఎందుకంటే మీకు అభ్యంతరం లేకపోతే లేమ్ హేపీనెస్ అనుకుంటే కులాసా కుర్చీ ఫ్రీగా సప్లయి చేయగలవారమూ కాని ఈ ఈజీ ఛెయిర్‌కి ఓ డిఫికల్టీ వుంది అది యేమన వేమన శతకం మా పిల్లాడు మా యింట్లో కూర్చుని వల్లెవేస్తూవుంటే కుర్చీకి ఒరిజినల్‌గా వున్న భవానీ కేన్వాసు గుడ్డ ఫర్మని చిరిగిపోయింది. నాటినుంచీ మూలని పడివున్న ఆ లేమ్ హేపీనెస్‌ని పైకితీసి, పంచదార గోనె సైడుకుట్లు విప్పి చాపలా పరచి అంచులు మడచి కుర్చీగుడ్డగా కడు రమ్యముగా అమర్చితిమి. గోనెగుడ్డకి కేన్వాస్ గుడ్డకన్న మంచి ఎలాస్టిసిటీ వుందని మా టెక్స్టైల్ కమిటీ వారు సిఫార్సుచేసిన పిమ్మటనే గన్నీక్లాత్‌ను అమర్చితిమని మనవిచేయుచున్నాము.

కాని, గోనెగుడ్డ ఏమిటి నాన్సెన్స్ అంటే స్వల్ప అదనపు ఛార్జీకి నైలాను. లేదా. టెరిలీను. లేదా స్ట్రెచ్ లాను కుర్చీ గుడ్డలు బిగించగలము. కాని ఇట్టి గుడ్డలు కోరువారు 'స్ట్రెచ్' వగైరాలకి సాగెడి గుణము స్వాభావికముగా యున్నదని ఎరుంగవలయును. సూక్ష్మకాయులు ఒక గంట. స్థూలకాయులు అరగంట కూర్చున్నచో స్ట్రెచ్ బాగా సాగి మీ పృష్ఠ భాగమును నేలకు తగిలింపచేయును అయినా బాధలేదంటే మీ యిష్టం....

వేసవి అధికోష్ణత భరించలేని వారికి అదనపు ఛార్జీతో విద్యుత్పంకాలునప్లయిచేయగలము ఏమిటిఅదనపు చార్జీఅదనపుచార్జీ అంటూ ధరలు పెంచేస్తున్నారు అని మీరు అనుకోరని మాకు తెలుసు. ఎందుకంటే మీ జీతం ధర, మీ పవరు ధర ఎక్కువ చెయ్యమనేగదా మీరు ఈ నిరాహారదీక్షకి పూనుకున్నారు ? ధరలేకుండా ఏపనీ జరగదని, ఏ వస్తువూ రాదని మీకు తెలిసినంతగా మాకు తెలియదు. చూసేరా మరి. మీకు మేము చెప్పుటయా ! హనుమంతుని ముందు కుప్పిగంతులు వైచుటయా !

ఫేనూవద్దు గీనూవద్దు అదనపు ఖర్చు భరించలేం అంటే అట్టివారికి హేండ్ ఫేన్స్ పురప్ విసనకర్రలు యిచ్చెదము. విసనకర్రల సదుపాయం యిది. మీరు ని. హా. దీ. చేస్తున్నందుకు మిమ్మల్ని ఎంకరేజ్ చెయ్యడానికి మీ మిత్రులు. అభిమానులు వస్తే ఆ ఫేన్స్ చేతిలో ఈ ఫేన్స్ పెట్టండి. పెట్టేక వారు మీకు విసురుతారో విసరబట్టి వారి ఫేనుత్వం రుజువుకి వస్తుంది ! ఔనా ?

అన్నట్టు పూలమాల లందోయ్ ! మీ సహాధ్యాయులు ఎడ్మైరర్స్ వగైరాలు దండలు తెచ్చి వేస్తే సరేసరి. కాని మేమే మీకు దండలువెయ్యాలంటే బీరపువ్వులు, కాకరపువ్వుల దండలు ఉచితంగా వెయ్యగలము. రిలే నిరాహార దీక్షలో ఎంతమంది కూర్చున్నా అందరికీ అనుదినం పుష్పములు ఫ్రీగా వేస్తాం. కాని—


తల వంచుకుని కూర్చుంటాను. తల ఎత్తి ఎవరిపక్కకు చూడను. కాని బుర్ర ఎత్తకుంతావుండుట కష్టముగావున్నదిఅని మీరంటే మీకు మోస్ట్‌మోడర్న్ ఫ్లవర్ మాల అతిస్వల్ప ఛార్జీకి మేమే వెయ్యగలం. మేము వేసే ఈ అధునాతన అనన్య సామాన్య పూలమాల మీ తల ఎత్తుకోనివ్వకుండా చేయగలదు. ఏమది ! అదే కదళీ పుష్పమాల పురప్ అరటిపువ్వుల దండ అరటిపువ్వులు సాలుమున్నూరు కాలము లభ్యమగును దండ దొరకదన్న భయంలేదు.

ఇహ క్రక్స్ ఆఫ్ ది మేటర్—

పెర్‌ఫెక్ట్ వేక్యూమ్ ఎలా వుండదో అటులనే పెర్ఫెక్ట్ ఫాస్ట్ లేక కటిక ఉపోష్యం లేక శుద్ధ నిరాహారదీక్ష వుండదని అందరికీ తెలిసినదే. పగటివేళ నీరు నిమ్మకాయరసము గ్లూకోజ్‌నీళ్ళు విహారియు లంతా తాగుచునే యుందురు. ఇవికాక ఖాళీ కడుపుమీద కిక్ యిచ్చే 'నీళ్ళు' తాగుతామంటే మా అభ్యంతరం లేదు. ఆరాయించుకునేవాళ్ళు ఏది తాగితే యెవరడిగేరు ?

వేసవికాలంలో లస్సీలు. థమ్సప్పులు. టోస డొన్లు. శీతాకాలంలో చాయ్ చాయ్ గరమ్ చాయ్ ఏర్పాటు చేస్తాం. చాయ్ ఏంటి ఛభ అంటే "సారా దునియామే సబ్ సారా పీతాహై" అంటే అదీయిస్తాం. అదీకాదంటే యిస్‌సే బడావాలా బహూత్ కడావాలా సప్లైకర్ సక్తాహై ! యు నేమ్ ఇట్ వుయ్ ఎరేంజ్ ఇట్. అదనపు ధనం మాత్రమే. ఓకే ?

కాని చిక్కు అంతా రాత్రి సప్లైస్‌తోనే వుంది. బైదివే. మీరు నొప్పైసెస్ అయితే చిక్కు అనుకుంటారుగాని ధక్కామక్కీలు తిన్నవారికి చీకుచింత నైజాన్తా.



ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక పాఠక లోకానికి, రచయితలు, రచయిత్రులు, చిత్రకారులు, ప్రకటన కర్తలు, ఏజెంటు మహాశయులకూ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు !

అయినా ఇదే మొదటిసారి నిరాహార దీక్ష అయితే మీరు తెలుసుకోవలసినది: రాత్రి పన్నెండున్నరలోగా వేడి వేడి ఇడ్లీ పూరి కుర్మా సప్లయి చెయ్యలేము. రవ్వదోసె. టమాటా ఆమ్లెట్లు చికెన్‌పులావ్ కావలసిన వారు రాత్రి ఒంటిగంటన్నరదాకా ఓపిక పట్టాలి....

ఇండియాలో ఒకే ఢిల్లీ వున్నట్టు. మాటికి కోటికి ఒక నాన్‌– టిఫిన్ పేకింగ్ నిహారీ సోదరుడు వుండవచ్చు. పాపం అలాటినోట్లో వేలుకూడా పెట్టని అమాయకుడు లాడూలు తిన్నాడు. జిలేబీలుతిన్నాడు చపాతీలు పరోటాలు కొట్టేసేడు అంటూ నిహారీలమీద మస్టీలో నిఘావేసే కాకీ సోదరులు సత్యదూరపు సమాచారం పంపుతూ వుంటారు....

ఓ సారి ఏమయిందో తెలుసా? ఓ జిల్లా నుంచి ఓ ఎస్పి ఓ నిహారీ సోదరుడు రసగుల్లాలు తిన్నట్టు తన రిపోర్టులో ఉటంకించేడుట. మంత్రి మీద అలిగి తనూ ఒక ప్రకటించని నిహారీలాటిదే చేస్తూన్న ఐజి ఆ రిపోర్టు అందుకుని రసగుల్లా పేరు చూసి నోరూరి ఆర్డర్లీకి కేక వేసేడుట "లావో జల్దీ రసగుల్లా...." ఇలా వుంటూ వుంటుంది డ్రామా ఇన్ రియల్ లైఫ్.

అందుచేత. ఏమీ తిననివారే అన్నీ తింటున్నట్టు రిపోర్టులు వెళ్తూ వుంటే మీకెందుకండి జంకు? ఈ శుభ సమయంలోనే నాలుగు రుచులు లాగించమని మా సలహా. ఏమి తిన్నా ఏమీ తినలేదనే అనుకుంటారుగదా ప్రజలు! ఈ గుహ్యం మేం చెప్పకుండా మీకు తెలిపినా. ఇది లిఖితంగనుక నాలుగు విషయాలూ కరకండీగా రాస్తేనే మంచిది. లేకపోతే రేపొద్దున మీరొక మాట. మేమొక మాటా!

ఇన్ని సదుపాయాలు సమకూర్చి నగరం నడిబొడ్డులో యిలాటి పైలా పచ్చీసులాటి వసతికి అద్దెఅంటూ అంతో. యింతో లేకపోతే యిదే స్థానిక తంజావూరు సత్రవు అనుకొని యెందరు శోంభేరీలు వేంచేస్తారో యెవుడికెరిక? అంతకన్న ముఖ్యమైన విషయంఅప్పుచేసి మేము ఈ బిల్డింగు కట్టించేం. వాయిదాలు సకాలంలో బకాయిలు లేకుండా కట్టకపోతే ఈ నిహారీని తాము స్వాధీనం చేసుకుంటామని మాకు అప్పిచ్చిన ప్రభుత్వ సంస్థ హెచ్చరిక చేసింది. అందుచేత....

ఒక రోజైనా శత జయంతి ఐనా అద్దె రోజువారీ రేటులో వసూలు చేస్తాము. రోజు అనగా ఒక నిమిషం నుంచి ఇరవై నాలుగు గంటల కాలమని మీకెరింగినదే. లాడ్జింగ్ హౌసులు ఈ విధంగానే ఛార్జి చేసాయని తమకి తెలిసినదే....

ఇండియాలో మన పెద్దలు ని. హా. దీ. యాభై అరవై రోజుల దాకా చేసేరుట. కాని ప్రపంచ రికార్డు ఒక ఫ్రెంచి వానికే వుందిట. ఇందులో కూడా మనం వెనుకబడి వున్నాం అంటే యిహ నేంచెప్పడం!

కాని మా నిహారీ శిబిరంలో కాలుపెట్టేరంటే వందరోజులు సునాయాసంగా లాగించగలరు. మా టవరనకి వంద అన్నాంగాని వెయ్యి దినాలైనా ఆశ్చర్యం లేదు. వరల్డ్ రికార్డుని బీట్ చెయ్యడమే కాక తుక్కు కొట్టేగలరు. ప్రచారంకోసం మా స్వలాభం కోసం ఇలా రాస్తున్నామని శంకించకండి. ఈ విషయంలో యింకా సోదాహరణగా రాయవలసినది బోలెడు వుందిగాని నిహారీ గురించి యింత పెద్ద కరపత్రమా అని మీరు బోరు ఫీలవకుండా మరొక్క పేరా పేరాన్నరతో ముగించేస్తున్నాము.

మేము ఇంత పకడ్బందీగా ఈ నిహారీ శిబిరం కట్టించినా కొత్త గనుక ఇదే నిహారీ శిబిరం అని ఈజీగా మీకు తెలిపేందుకు పైన పేర్కొన్న పెయింటరు ప్రహ్లాదరావుగారిచేత సైనుగుడ్డమీద సైను బోర్డు ఇలా రాయించేము.

## ఇదే నిరాహారదీక్షా శిబిరం

## PRAHLAD ARTS

పై అక్షరాలు తాటికాయలసైజో గుమ్మడికాయలసైజో రసజ్ఞులు గ్రహించగలరు. కాని. హతవిధీ! ఎవరో గుంటవెధవలు నిన్న తెల్లవారుఝామునవచ్చి మా బోర్డుపై చిరు సవరణ చేయడంతో ప్రస్తుతం అది ఈ విధంగా వుంది.

## నిద్రాహార దీక్షా శిబిరం

చూసేరా తుంటరులు ఎంత తెలివైనవారో! కామా కిల్డ్ ఎ మాన్ లాగ ఈ దెబ్బతో మా శిబిరం అర్థం పూర్తిగా మారిపోయింది మా శ్రమ అంతా బూడిదలో పోసిన పన్నీరు అయింది. అయినా ఆపదలయందు ధైర్యాన్ని ప్రదర్శించగలమేము మా పెయింటరుకి మళ్ళీ పని కలిగించకుండా దాన్ని అలాగే వుంచేం. ఇంకా లోతుగా ఆలోచిస్తే మనకేం పోయిందండి? మన ఆత్మలు ఆలోచనలు పరిశుద్ధమైనవి కావూ? "నా దేహ బరువుకు నే నేడ్వవలెగాని వారు లేడ్చు టెందుకోరన్నా" అని వాడెవడో పాడినట్టు. మన నిరాహారదీక్ష మనంచేస్తూ వుంటే ఎవరు ఏ తారుమారుచేస్తే మనకేమిట్టుంది?

పద్మ–వ్యూహాలరావు

షరా: ఇది చదివినవారు చదివేక చింపి పారేక. గెడ్డం గీసుకున్నప్పుడు పక్కన వాడక. కిళ్లీకొట్లకి ఇవ్వక– మీ మిత్రులకు ప్రొఫెషనల్ నిరాహార దీక్షలకు పాస్ ఆన్ చెయ్యమని కోరుతున్నాము.



"మర్మ గంగా ఝరీ ధర్మ గోదావరి...."

ఫొటో: ... ఎస్. రా..., కాకినాడ